చెరువుల్లో అడుగంటుతున్న నీరు

- ఆందోళనలో వరి వేసిన రైతులు
- మండలంలోని చెరువులన్నీ వర్షాధారమే
- 19వేల ఎకరాల్లో వరిసాగు



తాండ్ర్యాల శివారులో ఊర చెరువులో తక్కువగా ఉన్న నీళ్లు

కథలాపూర్: వర్షాకాలంలో అధికంగా వర్షాలు కురివడంతో భూగర్భజలాలు పెరిగాయని భావించిన రైతులు యాసంగిలోనూ ఎక్కువగా వరి సాగు చేశారు. ఇంకా వేసవికాలం ప్రారంభం కానే లేదు.. పలు గ్రామాల్లో చెరువుల్లో నీళ్ల అడుగంటి పోవడంతో పంటలు కాపాడుకునేది ఎలా అని మండలంలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. చెరువులను నింపి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

మండలంలో 19వేల ఎకరాల్లో వరిసాగు..

కథలాపూర్ మండలంలో 19 గ్రామాలుండగా.. ఏటా సుమారు 26వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తుంటారు. యాసంగిలో బోరు బావుల్లో సరిగా నీళ్లుంటాయో లేదోనని, విద్యుత్ సమస్యలుంటాయని భావించి ఈ యాసంగి సీజన్‌లో 19వేల ఎకరాల్లో వరిసాగు చేసినట్లు రికార్డుల్లో ఉంది. మండలంలోని రైతులు యాసంగి వరిపంటకు సంబంధించి డిసెంబర్, జనవరి నెలల్లో నాట్లు వేశారు. విద్యుత్ సమస్యలు నెలకొనడంతో రాత్రనకా, పగలనకా అష్టకష్టాలు పడి పంటను కాపాడుకున్నారు. ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నీళ్లు అడుగంటిపోవడం, బోరుబావుల్లో నీళ్ల రాని పరిస్థితి నెలకొనడంతో వరి గట్టెక్కడం కష్టమేనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

మండలంలో 84 చెరువులకు వర్షాధారమే..

మండలంలోని 19 గ్రామాల్లో కుంటలు, చెరువులు సుమారు 84 ఉన్నాయి. చెరువులు నిండటానికి వర్షమే ఆధారమని రైతులు పేర్కొంటున్నారు. మండలంలోని తక్కళ్లపెల్లి, దూలూర్, దుంపేట, కథలాపూర్, పెగ్గెర్ల గ్రామాల మీదుగా ఎస్సారెస్పీ వరదకాలువ వెళ్తున్నప్పటికీ విద్యుత్ మోటార్లతో ఆయా చెరువులు నింపే అవకాశం ఉంది. మిగతా గ్రామాల్లోని చెరువుల్లో నీళ్లు నిండాలంటే వర్షపునీరే దిక్కు. అధిక గ్రామాల్లోని చెరువుల్లో ప్రస్తుతం నీళ్ల తక్కువగా ఉన్నాయని, బోరుబావుల్లో నీళ్లు తక్కువగా వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. వేసవికాలం ప్రారంభం కాకముందే చెరువుల పరిస్థితి ఇలా ఉంటే వచ్చే రెండు నెలలు వరి పంటకు నీళ్లందించడం ఎలా అని రైతులు దిగులు చెందుతున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చొరవ చూపి వరద కాలువకు తాత్కాలికంగా మోటార్లు ఏర్పాటు చేసి చెరువులను నింపే ప్రయత్నం చేయాలని మండలం రైతులు కోరుతున్నారు.

పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం

మండలంలోని చెరువులను పరిశీలిస్తాం. చెరువుల్లో నీళ్లు అడుగంటితే వాటిని నింపే విషయంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాస్, నీటిపారుదలశాఖ ఏఈ, వేములవాడ సబ్ డివిజన్

అధికారులు స్పందించాలి



ఎల్లంపెల్లి ఎత్తిపోతల నీటితో కలిగోట సూరమ్మ చెరువు నింపాలి. సూరమ్మ చెరువు నుంచి తాండ్ర్యాలలోని ఊర చెరువుకు నీళ్లు వస్తాయి. దీంతో నాలుగు గ్రామాల పరిధిలో భూగర్భజలాలు పెరుగుతాయి. బోరుబావుల్లో నీటిమట్టం పెరిగి వరి పంటలకు నీళ్లందుతాయి. ఆ దిశగా అధికారులు త్వరగా చర్యలు తీసుకోవాలి.

– అల్లూరి జనార్దన్‌రెడ్డి, రైతు, తాండ్ర్యాల

రాళ్లవాగు ప్రాజెక్టుతో నింపాలి



మండల సరిహద్దులోని రాళ్లవాగు ప్రాజెక్టులో పుష్కలంగా నీళ్లున్నాయి. కుడికాలువ ద్వారా నీటిని వదిలి భూషణరావుపేట శివారులోని తుమ్మల చెరువు నింపాలి. దీంతో వందలాది ఎకరాల్లో సాగు చేసిన వరిపంటకు నీళ్లందుతాయి. నాయకులు, అధికారులు చొరవ చూపి వరిపంట కాపాడాలి.

– జాటోత్ పూల్‌సింగ్ నాయక్, రైతు, భూషణరావుపేట

క్లుప్తంగా

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న తుల ఉమ

కథలాపూర్: మండలకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. మేడిపెల్లి, భీమారం మండలకేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆమె వెంట నాయకులు బొంగోని రాజాగౌడ్, మేడిపెల్లి గంగాధర్, పిడుగు ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మేడిపెల్లి: మేడిపెల్లి, భీమారం మండలాల్లో జూనియర్, డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేసి, మోత్కురావు పేట్ నుంచి చందుర్తి రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని బీజేపీ నాయకురాలు తుల ఉమ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాను కలిసి వినతి పత్రం సమర్పించారు. బొంగోని రాజగౌడ్, అంజయ్య, మారుతి, ఆజయ్, గంగాధర్ ఉన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కోరుట్ల: పట్టణంలోని బస్టాండ్ రోడ్‌లో గల ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరకాండ పుస్తకాన్ని మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పేద యువతి పెళ్లికి మంత్రి చేయూత

వెల్గటూర్: ఎండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన నిరుపేద బీఆర్‌ఎస్ కార్యకర్త నిమ్మ రాము కూతురు వివాహం మంగళవారం జరిగింది. పెళ్లిఖర్చుల నిమిత్తం మంత్రి కొప్పుల ఈశ్వర్ రూ.20వేలు అందజేశారు. ఎంపీపీ కూనమల్ల లక్ష్మి, బీఆర్‌ఎస్ వెల్గటూర్, ఎండపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచంద్రం, సింహాచలం జగన్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పత్తిపాక వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, పడకల్ సర్పంచ్ కంది లావణ్య, నాయకులు కంది విష్ణు, మ్యాకల అంజయ్య, అనిల్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రాయికల్: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మదన్‌మోహన్ అన్నారు. ఈ మేరకు మంగళవారం రాయికల్ మండలం కుమ్మరిపల్లి, ఆలూరు, వీరాపూర్ గ్రామాల్లో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మండల అధ్యక్షుడు వేణు పాల్గొన్నారు.

రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

ఇబ్రహీంపట్నం: రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని పార్టీ మండల ఇన్‌చార్జి పూదరి అరుణ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని డబ్బా గ్రామంలో ప్రజా గోస, బీజేపీ భరోసా కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు జకరయ్య, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు బైన మహేశ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బుక్య రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్, బూత్ కమిటీ అధ్యక్షుడు పుప్పాల మహేశ్, దేవులాల్, నరేశ్ పాల్గొన్నారు.

సుందరీకరణ పనులు చేపట్టాలి



మాట్లాడుతున్న సంఘాల నాయకులు

జగిత్యాలటౌన్: పట్టణంలోని తహసీల్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహ సుందరీకరణ పనులు వెంటనే చేపట్టాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో దళిత సంఘాల నాయకులు మంగళవారం సమావేశమై మాట్లాడారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు విగ్రహ సుందరీకరణ పనులు చేసి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు. నాయకులు సతీశ్, శ్రీను, గంగారాం, కిషన్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాలరూరల్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తోందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేటలో రూ.15లక్షలతో నిర్మించే సీసీరోడ్డు నిర్మాణ పనులకు రూ.10 లక్షల మండల పరిషత్ నిధులతో అదనపు తరగతి గదులకు, కల్యాణ మండపంలో టాయిలెట్స్ నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబారిపేటకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఎంపీపీ ములాసపు లక్ష్మి, జెడ్పీటీసీ మహేశ్, సర్పంచ్ గంగాధర్, ఎంపీటీసీ మల్లారెడ్డి, ఉపసర్పంచ్ నారాయణ, నాయకులు మల్లేశం, బక్కన్న, గంగాధర్, శంకరయ్య, వెంకటేశం, ఏఈ రాజమల్లయ్య, ఎంపీడీవో శైలజరాణి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి

జగిత్యాల: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఇటీవల నూతనంగా ఏర్పడ్డ తిమ్మాపూర్, మోతె, జగిత్యాల కల్లు గీత పారిశ్రామిక నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలి

జగిత్యాల: జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన గీత పారిశ్రామిక సంఘం సభ్యులు గ్రామంలో ఈత చెట్లు నాటి వాటిని పెంచుకునేందుకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. కాగా వెంటనే గౌడ సంఘం సభ్యులను కలెక్టరేట్‌కు తీసుకెళ్లి సమస్యను కలెక్టర్‌కు విన్నవించారు. స్థలం మంజూరు చేయాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి స్థలం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ నారాయణగౌడ్, నాయకులు సతీశ్ ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సారంగాపూర్: అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఏకకాలంలో అమలు చేయడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని ఒడ్డెరకాలనీ క్రీడాప్రాంగణాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో రూ.10లక్షలతో ఏర్పాటు చేసే సీసీరోడ్డు నిర్మాణ పనులకు, రూ.20లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు, లక్ష్మీదేవిపల్లిలో రూ.15లక్షలతో ఏర్పాటు చేస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. జెడ్పీటీసీ మేడిపల్లి మనోహర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ సొల్లు సురేందర్, సర్పంచ్‌లు పల్లపు వెంకటేశ్, పాంపర్తి లక్ష్మి, ఎంపీటీసీలు మాలెపు విమల, ఏలేటి మమత, విండో చైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి, విండో వైస్‌చైర్మన్ బాపిరాజు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

రాయికల్: ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని అల్లీపూర్‌లోని శివాలయాన్ని దర్శించుకున్నారు. ఎంపీటీసీ మోర విజయలక్ష్మి, సింగిల్‌విండో చైర్మన్ రాజలింగం, నాయకులు తిరుపతి, గోపి, మోబీద్ పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి నిధులు



ప్రొసీడింగ్ అందజేస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ వసంత

రాయికల్: మండలంలోని సింగరావుపేట గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి జెడ్పీ నిధుల నుంచి రూ.4లక్షలు మంజూరు చేయగా ప్రొసీడింగ్ కాపీని మంగళవారం జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత రాయికల్ జెడ్పీటీసీ జాదవ్ అశ్విని చేతుల మీదుగా అందజేశారు. సర్పంచ్ రాంచందర్‌రావు, యూత్ నాయకులు మల్లేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ మోసాలను ప్రజలు గ్రహించాలి



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

జగిత్యాలటౌన్: రాష్ట్ర ప్రభుత్వ మోసాలను ప్రజలు గ్రహించాలని బీజేపీ జిల్లా నాయకుడు పన్నాల తిరుపతిరెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని శక్తి కేంద్రంలోని బూత్ నంబర్ 161, 162,163లలో పార్టీ పట్టణశాఖ ఆధ్వర్యంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్, శక్తి కేంద్ర ఇన్‌చార్జి కొక్కిస సత్తయ్య, కాసారపు శ్రీనివాస్‌గౌడ్, కాసారపు నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

23న మార్కెట్‌యార్డు బంద్

జగిత్యాలరూరల్: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ అడ్తీ ఖరీదుదారుల సంఘం రాష్ట్రవ్యాప్తంగా 23న నిరసన కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో జగిత్యాల మార్కెట్‌యార్డులో ధాన్యం కొనుగోళ్లు నిలిపివేయనున్నట్లు తెలిపారు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పన్ నక్కల రాధ కోరారు.

స్వచ్ఛభారత్‌పై శిక్షణ కార్యక్రమం

బుగ్గారం: స్వచ్ఛభారత్ రెండో దశ అమలుపై బుగ్గారం మండల కేంద్రంలో శిక్షణా కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఎంపీపీ బాదినేని రాజమణి అధ్యక్షతన నిర్వహించే ఈ శిక్షణను జెడ్పీటీసీ రాజేందర్ ప్రారంభించారు. మండల, గ్రామ స్థాయిలోని వివిధ శాఖలకు చెందిన అధికారులకు స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమానికి సంబంధించిన పలు అంశాలపై కార్యక్రమ ప్రధాన శిక్షకులు నవీన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఎంపీడీవో తిరుపతి, ఎంపీవో అఫ్జల్‌మియా, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ సీసీరోడ్డు పనులు ప్రారంభం

కథలాపూర్: మండలంలోని పోసానిపేటలో సీసీరోడ్డు పనులను మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఉపాధిహామీ పథకం కింద సీసీరోడ్లకు రూ.25లక్షలు మంజూరైనట్లు వారు పేర్కొన్నారు. సర్పంచ్ మిట్టపెల్లి గంగారెడ్డి, ఉపసర్పంచ్ బత్తుల అశోక్, వార్డుసభ్యులు మల్లేశం, శ్రీధర్, కారోబార్ నరేశ్ పాల్గొన్నారు.

✦ నంచర్లలో..

పెగడపల్లి: మండలంలోని నంచర్లలో సీసీరోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ మహేందర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన రూ.10లక్షలతో ఈ రోడ్డు పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. యువత

✦ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

మల్యాల: మండలంలోని ముత్యంపేట గ్రామంలోని శ్రీకొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ.100 కోట్లు కేటాయించడంతో కృతజ్ఞతగా పోతారం గ్రామంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జెడ్పీటీసీ కొండపల్కల రాంమోహన్‌రావు, మాజీ ఎంపీపీ ఎడిపెల్లి అశోక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్లు మధుసూదన్‌రావు, సాగర్‌రావు, రాంలింగారెడ్డి పాల్గొన్నారు.

✦ అర్హులందరూ కంటిపరీక్షలు చేసుకోవాలి

పెగడపల్లి: అర్హులందరూ కంటి పరీక్ష చేసుకోవాలని ఎంపీవో మహేందర్, నంచర్ల విండో చైర్మన్ వేణుగోపాల్ కోరారు. ఈ మేరకు మండలంలోని దీకొండ గ్రామంలో మంగళవారం కంటివెలుగు శిబిరం ప్రారంభించారు. సర్పంచ్ భాగ్యలక్ష్మి, వైద్యాధికారి నరేశ్, సిబ్బంది శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

✦ ఉచిత రక్త వైద్యశిబిరం

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని టీఆర్‌నగర్‌లో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. 50 రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, శివకుమారి, స్పందన, ల్యాబ్ టెక్నీషియన్ బెనర్జీ పాల్గొన్నారు.

✦ వితంతు పింఛన్ కోసం దరఖాస్తులు..

ఇబ్రహీంపట్నం: మండలంలోని అర్హులైన వితంతులు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ భీమేశ్వరి మంగళవారం తెలిపారు.

✦ సాహితీ రంగానికి తీరని లోటు

జగిత్యాల: ప్రముఖ రచయిత్రి, ఉపాధ్యాయురాలు ఇందిర మృతి సాహితి రంగానికి తీరని లోటని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం దేవిశ్రీ గార్డెన్స్‌లో సాహితి వేదిక ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. సాహితీవేత్తలు అనిత, సరోజన, జమున, గీతరెడ్డి, లక్ష్మి, లావణ్య, సరళ, శ్రీనివాస్, గంగాధర్, శ్యామ్‌సుందర్, మాణిక్యం, రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

✦ శ్రీలక్ష్మీదేవి జాతర ఉత్సవాలు ప్రారంభం

సారంగాపూర్: మండలంలోని పోతారం గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీదేవి అమ్మవారి జాతర ఉత్సవాలు మంగళవారం రాత్రి ప్రారంభమయ్యాయి.

✦ వననర్సరీ పరిశీలన

కథలాపూర్: మండలంలోని సిరికొండలో వన నర్సరీని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రావు మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. ఎంపీడీవో జనార్దన్, కార్యదర్శి సర్సారెడ్డి ఉన్నారు.

✦ ఖేంచంద్‌శర్మ మృతి హిందూ సమాజానికి తీరని లోటు

జగిత్యాలటౌన్: అఖిల భారత గోరక్షా ప్రముఖ్ మాన్యశ్రీ ఖేంచంద్‌శర్మ ఆకస్మిక మృతి హిందూ సమాజానికి తీరని లోటని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు బోయిని పద్మాకర్ పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓంకార్‌భవన్‌లో ఖేంచంద్ సంస్మరణ సభ నిర్వహించి నివాళి అర్పించారు.

మహిళా సాధికారతతోనే అభివృద్ధి



ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల: మహిళలు ఆర్థికంగా ఎదగడంతోపాటు, సాధికారత సాధించినప్పుడే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఉషోదయ మండల సమాఖ్య ఆధ్వర్యంలో అద్దెకు ఇచ్చేందుకు కొనుగోలు చేసిన వ్యవసాయ పరికరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.15.20లక్షల విలువైన ట్రాక్టర్, రోటోవేటర్ తదితర వ్యవసాయ పరికరాలను ఉషోదయ మండల సమాఖ్య ఆధ్వర్యంలో కొనుగోలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొండపల్కల రాంమోహన్‌రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, ఏకేపీ ఏపీఎం రాజయ్య, వైఎస్ ఎంపీపీ రవి, సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, కుమారస్వామి పాల్గొన్నారు.

దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా కొండగట్టు

కొడిమ్యాల: రానున్న రోజుల్లో కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానాన్ని దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ.100 కోట్లు ప్రకటించడంపై మండలంలోని అన్ని హనుమాన్ ఆలయాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో కొండగట్టు క్షేత్రం అత్యంత వైభవంగా విరాజిల్లుతుందన్నారు. ఎంపీపీ మేనేని స్వర్ణలత, జెడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పులి వెంకటేశ్ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం



గురువులకు సన్మానం

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని ఐఐటీ అకాడమీలో మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ హరిచరణ్‌రావు మాట్లాడుతూ మాతృభాష సహజంగా ఎంతో గొప్పదని, అమ్మ అంటేనే మాతృభాష అని, ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్లే మాతృభాషను కాపాడుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీధర్‌రావు, మౌనికరావు పాల్గొన్నారు.

మాతృభాష అమ్మలాంటిది

జగిత్యాల: మాతృభాష అమ్మలాంటిదని నలంద కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు అధ్యాపకులను సన్మానించారు.

ప్రగతి పాఠశాలలో..

రాయికల్: పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలుగు పద్యాలు, కవితలు, తెలుగు భాష గొప్పదనం గురించి పోటీలు నిర్వహించారు. చైర్మన్ బాలె శేఖర్, కరస్పాండెంట్ జయశ్రీ, డైరెక్టర్ నిఖిల్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే



మాట్లాడుతున్న సాంబారి ప్రభాకర్

మల్లాపూర్: బీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ప్రజలు 2023లో బీజేపీకే పట్టం కట్టనున్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సాంబారి ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతు ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై బీజేపీ క్షేత్రస్థాయిలో ప్రజల పక్షాన పోరాటం చేస్తోందన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జీ ముత్యాల చంద్రశేఖర్, బూత్ అధ్యక్షులు చింతకింది రాజు, లవంగ శివకుమార్, ఎర్ర రాజు, సీనియర్ నాయకులు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, బద్దం సోమరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి పాల్గొన్నారు.

వాతావరణంలో మార్పులతోనే వరికి తెగుళ్లు



మాట్లాడుతున్న రమేశ్

మెట్‌పల్లి: వాతావరణంలో సంభవిస్తున్న మార్పులతో వరిపంటకు తెగుళ్లు పడుతున్నాయని సహాయ వ్యవసాయ సంచాలకులు రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని మెట్లచిట్టాపూర్‌లో మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మొగి పురుగు, అగ్గి తెగులు, జింకు దాతు లోపం వంటి వాటితో వరి దెబ్బతింటుందన్నారు. సర్పంచ్ శేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ భూమేశ్వర్, ఏఓ షాహిద్ అలీ ఉన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

మల్లాపూర్: వరిసాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని వ్యవసాయ విస్తరణ అధికారి సాయిప్రియ సూచించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని రేగుంటలో రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో వరిపొలాలను ఆమె పరిశీలించారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మేడిపెల్లి: మండలంలోని కొండాపూర్ గ్రామం నుంచి శివగంగ దేవస్థానానికి వెళ్లే రహదారిలో నిర్మించే సీసీరోడ్డు నిర్మాణ పనులను మంగళవారం జెడ్పీ వైస్‌చైర్మెన్ హరిచరణ్‌రావు ప్రారంభించారు. ఈజీఎస్ నిధుల ద్వారా రూ.70లక్షల నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అభిలాష్, ఎంపీపీ ఉమాదేవి, ఉపసర్పంచ్ విజయ, ఎంపీటీసీ రాజు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ఇంటింటికీ చేరవేయాలి

ధర్మపురి: రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరవేయాలని మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య కోరారు. ఈ మేరకు మండలంలోని తుమ్మెనాలలో మంగళవారం శక్తి కేంద్రం ఇన్‌చార్జి అప్పాల మల్లేశం, ఎంపీటీసీ అకుబత్తిని తిరుపతి ఆధ్వర్యంలో ప్రజాగోస–బీజేపీ భరోసాలో భాగంగా స్ట్రీట్‌కార్నర్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల మల్లేశం, మండల అధ్యక్షుడు సంగెపు గంగారాం, రాష్ట్ర నాయకులు ఓరుగంటి చంద్రశేఖర్, నాయకులు వైకుంఠం, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి మోక్షమెన్నడు?



చెన్నకేశవనాథ ఆలయం

రాయికల్: పట్టణంలోని అతి పురాతనమైన చెన్నకేశవనాథ ఆలయం అభివృద్ధికి ప్రభుత్వం టీయూఎఫ్‌ఐడీసీ నిధుల నుంచి 2022లో రూ.కోటి నిధులు మంజూరు చేసినప్పటికీ టెండర్‌కు నోచుకోకపోవడంతో ఆలయ అభివృద్ధి శూన్యంగా మారింది. దేశంలోనే రెండో పంచముఖ లింగం ఉన్న ఆలయ అభివృద్ధిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

నిధులు మంజూరైనా..

పట్టణంలోని చెన్నకేశవనాథ ఆలయం పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం గుర్తించింది. రాయికల్ మున్సిపాలిటీగా ఏర్పడటంతో మున్సిపల్ అభివృద్ధి కోసం రూ.25 కోట్లు మంజూరు చేయగా చెన్నకేశవనాథ ఆలయాభివృద్ధికి రూ.కోటి కేటాయించి ప్రతిపాదనలు పంపించారు. కానీ నేటికీ టెండర్‌కు నోచుకోవడం లేదు. నిధులు మంజూరైనా టెండర్‌కు నోచుకోకపోవడంతో ఆలయాభివృద్ధి శూన్యంగా మారింది. ఇప్పటికైనా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎంపీ ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్సీలు జీవన్‌రెడ్డి, కల్వకుంట్ల కవిత స్పందించి పురాతన ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పట్టణ, మండల ప్రజలు కోరుతున్నారు.

కనుల పండువగా రథోత్సవం



రథం లాగుతున్న భక్తులు

రాయికల్: మండలంలోని అల్లీపూర్ గ్రామంలో శివపార్వతుల రథోత్సవం మంగళవారం కనుల పండువగా నిర్వహించారు. అర్చకులు అంగడి భువనేశ్వర్ ఆధ్వర్యంలో ఆలయంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రథంపై ప్రతిష్ఠించి గ్రామంలో పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. రథోత్సవంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, జెడ్పీటీసీ జాదవ్ అశ్విని, బీజేపీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ శైలేందర్‌రెడ్డి, సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, ఎంపీటీసీ మోర విజయలక్ష్మి, ఉపసర్పంచ్ సాగర్‌రావు, ఆలయ కమిటీ చైర్మన్ నామని శేఖర్, సింగిల్‌విండో చైర్మన్ రాజలింగం పాల్గొన్నారు.